తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

02 జూన్2024

సంపుటి : 01

సంచిక : 365

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna










తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

02 జూన్2024

సంపుటి : 01

సంచిక : 365

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు


- గవర్నర్‌ను కలిసి ఆహ్వానించిన సిఎం
- ఉదయం గన్‌పార్క్‌లో సిఎం రేవంత్ నివాళి
- పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరణ
- ప్రజలను ఉద్దేశించి ప్రసంగం
- ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు
- జయజయహే తెలంగాణ గీతావిష్కరణ
- కవులు, కళాకారులు, ఉద్యమకారులకు సన్మానం

**తరంగాలు–హైదరాబాద్,**

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ వేడుకల్లో అందరినీ భాగస్వాములను చేయనుంది. గత పదేండ్లలో లేని విధంగా అందరినీ కలుపుకుని, రాజకీయాలకు అతీతంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఉదయమే గన్‌పార్క్ వద్ద అమరులకు సిఎం రేవంత్ నివాళి అర్పించి, అక్కడి నుంచి పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ ఉత్సవాలకు గవర్నర్ రాధాకృష్ణన్‌ను సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు స్వయంగా ఆహ్వానించారు. ముఖ్య అతిథిగా రావాలని

-మిగతా 2 లో





## మళ్లీ మోడీకే ప్రజల పట్టం

- మూడోసారి ప్రధానిగా మోడీ
- దేశవ్యాప్తంగా ప్రజల తీర్పు
- అన్ని ఎగ్జిట్ ఫలితాల్లో ఎన్‌డిఏకు మొగ్గు
- 400 సీట్ల సంఖ్యను చేరుకోదని వెల్లడి
- ఇండియా కూటమికి పెరిగిన బలం
- బలమైన ప్రతిపక్షంగా చేరకునే అవకాశం

**తరంగాలు–న్యూఢిల్లీ,**

మోడీ మూడోమారు ప్రధాని కావడం ఖాయమని ఎగ్జిట్ పోల్ ఫలితాలు వెల్లడించాయి. మరోమారు బిజెపి కూటిమిదే అధికారమని

-మిగతా 2 లో



## కుబేరుల జాబితాలో టాప్‌లో అదానీ

-ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా అదానీ

-రెండవ స్థానంలో అంబానీ

న్యూఢిల్లీ,

బ్లూమ్ బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ప్రపంచ టాప్ బిలియనీర్ల జాబితాలో మార్పులు చోటుచేసుకున్నాయి. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ.. కుబేరుల జాబితాలో టాప్‌లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీని వెనకకు నెట్టి ప్రథమ స్థానంలో నిలిచారు. గత కొద్ది రోజులుగా స్టాక్ మార్కెట్‌లో ఉన్న అదానీ

-మిగతా 2 లో

## తిరోగమన దిశలో కాంగ్రెస్ పాలన

- అభివృద్ధిని పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వం
- తెలంగాణ ఆవిర్భావం కాంగ్రెస్ దయాభిక్ష కాదు
- తొలి,మలి దశల్లో పోరాడి సాధించిన ఘన చరిత్ర
- తెలంగాణ ఉద్యమాన్ని రక్తసిక్తం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది
- అందుకే మీరు నిర్వహించే ఉత్సవాల్లో మేము పాల్గొనం
- సిఎం రేవంత్ రెడ్డికి మాజీ సిఎం కెసిఆర్ బహిరంగ లేఖ



**తరంగాలు–హైదరాబాద్,**

తెలంగాణ అభివృద్ధి తిరోగమన దిశలో సాగిస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించే తెలంగాణ దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో పాల్గనరాదని నిర్ణయించినట్లు మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భారాస అధినేత కేసీఆర్ 22 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలకు రావాలని ఆహ్వానం పంపిన నేపథ్యంలో ప్రజల పక్షాన బహిరంగ లేఖ రాస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితం.. అమరుల త్యాగాల పర్యవసానం. కానీ, కాంగ్రెస్ దయాభిక్షగా మీరు చేస్తున్న ప్రచారాన్ని

-మిగతా 2 లో





## గ్రూప్–1 ప్రిలిమ్స్ హాల్‌టిక్కెట్లు విడుదల

హైదరాబాద్, తెలంగాణలో గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం హాల్‌టికెట్లను విడుదల చేసింది. జూన్ 9న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట జరిగే ఈ పరీక్ష రాసే అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో

-మిగతా 2 లో



## ఇండియా కూటమికి 295 సీట్లు ఖాయం

- కూటమి నేతలతో సమావేశంలో ఖర్గే ధీమా

**తరంగాలు–న్యూఢిల్లీ,**

లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమికి 295 సీట్లకు పైగా వస్తాయని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. 'ఇండియా' కూటమి పార్టీల నేతలతో శనివారం సమావేశానంతరం వారంతా గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ, తమ కూటమికి

-మిగతా 2 లో

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అటకెక్కించే కుట్రలు

- సమగ్ర విచారణ జరగకుండా చేస్తున్నారు
- సరిగ్గా విచారణ జరిగితే కేసీఆర్, కేటీఆర్ జైలుకే
- విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు
- బండి సంజయ్ లేఖ తీవ్ర ఆరోపణలు



**తరంగాలు–హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి సంజయ్ లేఖ రాశారు. కాళేశ్వరం మాదిరిగానే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరగకుండా అటకెక్కించే కుట్రలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఈ రెండు అంశాలపై విచారణ జరిగితే కేసీఆర్, కే

-మిగతా 2 లో

## కుబేరుల జాబితాలో టాప్‌లో అదానీ

(మొదటి తరువాయి)

కంపెనీ షేర్లు భారీగా పెరగడంతో అతడి సంపద పెరిగింది. దీంతో అత్యంత సంపన్నుడిగా అదానీ నిలిచారు. ప్రస్తుతం అదానీ ప్రపంచ సంపన్నుల జాబితాలో 11వ స్థానానికి చేరారు. అదానీ నికర విలువ 111 బిలియన్ డాలర్లు. ముఖేష్ అంబానీ నికర విలువ 109 బిలియన్ డాలర్లు కాగా ఆయన సంపన్నుల జాబితాలో 12వ స్థానంలో నిలిచిపోయారు. సుప్రీం కోర్టు సానుకూల తీర్పు తర్వాత షేర్ల ధర పెరగడంతో అదానీ సంపద విలువ కూడా భారీగా పెరిగింది. గత 24 గంటల్లోనే అదానీ నికర లాభం 5. 44 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. అత్యధికంగా 2024 సంవత్సరంలో సంపాదిస్తున్న బిలియనీర్లలో గౌతమ్ అదానీ ఒకరు. అదానీ జనవరి 1 2024 నుంచి ఇప్పటి వరకు 26.8 బిలియన్ డాలర్లు సంపాదించారు. కేవలం ఈ ఏడాది ముఖేష్ అంబానీ సంపద 12.7 బిలియన్ డాలర్లు పెరిగింది. 2023 జనవరిలో హిండెన్ బర్గ్ నివేదిక అనంతరం ఏకంగా 34 వంతు సంపద కోల్పోయారు. అదానీకి చెందిన కంపెనీ షేర్ల విలువ భారీగా పడిపోవడంతో భారత్ తో పాటు ప్రపంచ దేశాల సంపన్నుల జాబితాలో ఆయన చాలా స్థానాలు కోల్పోయారు. దాదాపు 16 నెలల తర్వాత మళ్లీ ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా నిలిచారు. ట్రేడింగ్ చివరి రోజు శుక్రవారం స్టాక్ మార్కెట్ లో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లలో 14 శాతం పెరుగుదల పొందింది. ట్రేడింగ్ మ్నెగిసే సరికి 10 కంపెనీలు లాభాలను ఆర్జించాయి. దీంతో అదానీ పవర్ స్టాక్ భారీ పెరుగుదల నమోదు చేసుకుంది

## గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్లు విడుదల

(మొదటి తరువాయి)

563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తులు స్వీకరించగా.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4.03 లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. పరీక్ష రోజు ఉదయం 9గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థుల్ని అనుమతించనున్నారు. పది దాటితే పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తామని.. ఆ తర్వాత ఎవరినీ లోపలికి అనుమతించేది లేదని అధికారులు స్పష్టంచేశారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై అటకెక్కించే కుట్రలు

(మొదటి తరువాయి)

ఒటీఆర్ జైలుకు వెళ్లక తప్పదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఫోన్ ట్యాపింగ్ పై విచారణ జరగకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నాయని తెలిపారు. భారీ ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తమ ద్రుష్టికి వచ్చిందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కారకులు కేసీఆర్, కేటీఆర్ లకు నోటీసులిచ్చి విచారిస్తే రాష్ట్ర దర్యాప్తు సంస్థల విశ్వసనీయత పెరిగేదన్నారు. ఆ పని చేయకపోవడంవల్లే సీబీఐ విచారణ కోరుతున్నామన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత తీవ్రమైన నేరమన్నారు. ప్రజాప్రతినిధులకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రసాదించిన హక్కులను కూడా ఫోన్ ట్యాపింగ్ తో కాలరాశారన్నారు. భార్యాభర్తలు మాట్లాడుకునే అంశాలను కూడా ట్యాపింగ్ చేసి వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డారన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వ్యాపారులు, బిల్డర్లు, పారిశ్రామికవేత్తలుసహా పలువురు సెలబ్రిటీలను బెదిరించి డబ్బులు వసూలు చేయడంతోపాటు తమ అవసరాలను తీర్చుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుండి ప్రత్యేకంగా పరికరాలు తెప్పించారన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయాక ఫోన్ ట్యాపింగ్ పరికరాల ధ్వంసం పేరుతో దేశ భద్రతకు, ఉగ్రవాదులకు సంబంధించిన కీలకమైన సమాచార డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. వ్యాపార సంస్థలు ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వకుండా ఫోన్ ట్యాపింగ్ ను వాడుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నా ఎందుకు స్వదేశానికి రప్పించలేకపోయారన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలు నిగ్గు తేలాలంటే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు జోక్యం అనివార్యం అన్నారు. మీరే సీబీఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాయండన్నారు. రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కోరారు. ప్రతిపక్షాలపై సైబర్ దాడికి కారకుడైన మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ లకు నోటీసులిచ్చి విచారణ జరిపి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ హక్కులనే ఉల్లంఘించిన కేసీఆర్ ను, కేటీఆర్ లు ఎమ్మెల్యే పదవులకు అనర్హులు అని తెలిపారు. తెలంగాణ శాసనసభా నాయకుడిగా ఉన్న మీరు కేసీఆర్, కేటీఆర్ లను అనర్హులుగా ప్రకటించే విషయంపై స్పీకర్ కు లేఖ రాయాలన్నారు.

## ఇండియా కూటమికి 295 సీట్లు ఖాయం

(మొదటి తరువాయి)

295కి పైగానే సీట్లు వస్తాయని, ఆ సంఖ్య కూడా దాటవచ్చని, అంతకంటే మాత్రం తగ్గవని చెప్పారు. ప్రజలు ఇచ్చిన సమాచారం, ప్రజల సర్వే ఆధారంగా తాము ఈ విషయం చెబుతున్నామని అన్నారు. ప్రభుత్వ సర్వేలపై మాట్లాడుతూ, ప్రభుత్వాలకు సర్వేలు కూడా ఉంటాయని, సర్వేలకు వాళ్లకు (బీజేపీ) చాలా మార్గాలుంటాయని, మీడియా కూడా వారి పాక్షిక సత్యాలను హైలైట్ చేస్తుంటాయని అన్నారు. తమ కూటమి ఐక్యంగా ఉందని, ఇకముందు కూడా ఐకృత ఇలాగే కొనసాగుతుందని, తమ ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నాలు ఎవరూ చేయలేరని చెప్పారు.

.....

# నేడు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

(మొదటి తరువాయి)

సోనియాను ఆహ్వానించినా ఆమె రాక అనుమానమని అంటున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. జూన్ 2న ఉదయం పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే ఈ సందర్భంగా జయజయే తెలంగాణ గీతాన్ని సిఎం రేవంత్ జాతికి అంకితం చేయనున్నారు. కళాకారులు, కవులు, ఉద్యమకారులను సన్మానించానున్నారు. ఇకపోతే గత ప్రభుత్వం 2014 నుంచి 2023 దాకా పదేండ్లలో ఒక్కసారి కూడా ఉద్యమకారులను ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానించలేదు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనాలని ఉద్యమకారులందరికీ ఆహ్వానం పంపించింది. కలెక్టర్ల ద్వారా ఆహ్వానాలు వెళ్లాయి. ఆవిర్భావ వేడుకల్లో ఆదివారం ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల కవాతు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారు. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్నివాల్, లేజర్ షో లాంటి కార్యక్రమాలతో పాటు ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు సీఎం రేవంత్, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు సోనియా రావడం లేదని తెలుస్తోంది. అంతకంటే ముందే ఈ అంశం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. సోనియా ఆహ్వానాన్ని బీజేపీ నేతలు తప్పుబట్టారు. అయితే తెలంగాణ దేవత అయిన సోనియాను ఎందుకు ఆహ్వానించకూడదని ప్రశ్నించారు అధికార పార్టీ నేతలు. చివరికి వ్యక్తిగత కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయ్యింది. జూన్ 2న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెట్టి సర్కార్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆవిర్భావ వేడుకలకు సోనియాను ఆహ్వానించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన భేటీలో కేబినెట్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ఢిల్లికి వెళ్లి ముఖ్య అతిథిగా రావాలంటూ ఆహ్వానించారు సీఎం రేవంత్ రెడ్డి. అయితే ఈ వేడుకలకు సోనియా గాంధీ హాజరు కావడం లేదని ఏఐసీసీ తెలిపింది. అనారోగ్యం కారణాలతో సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు చేసుకున్నట్లు పేర్కొంది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఆదివారం సోనియా గాంధీ తెలంగాణకు రావాల్సి ఉంది. వైద్యుల సూచన మేరకు తెలంగాణ పర్యటనకు రాలేకపోతున్నట్లు వెల్లడించారు. తెలంగాణ 10 ఏళ్ల ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాజ్ భవన్ వెళ్లి రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు రావాలని గవర్నర్‌కు సీఎం, డిప్యూటీ సీఎం పూల బోకే ఇచ్చి మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్నాయి. దీంతోపాటు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పోలీసులు ప్రకటించారు. ఈ ఆంక్షలు శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి 12 గంటల వరకు కొనసాగుతాయని వెల్లడించారు. గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భేటీ అయ్యారు.

# మళ్లీ మోడీకే ప్రజల పట్టం

(మొదటి తరువాయి)

దాదాపు అన్ని సంస్థలు నంబర్ అటుఇటుగా ఎన్‌డిఎకు మరోమారు ప్రజలు పట్టం కట్టారని వెల్లడించాయి. అదే సందర్భంలో కాంగ్రెస్ గతం కన్నా భారీగా సీట్లను సంపాదించుకుంది. ఇండియా కూటమి కూడా గణనీయంగా సీట్లు సంపాదించి గట్టి ప్రతిపక్షంగా రాబోతోందని ఫలితాలు వెల్లడిస్తున్నాయి. ఇకపోతే ఈ దఫా 400 సీట్లు అన్న బిజెపి కలలు మాత్రం నెరవేరేలా కనిపించడం లేదు. దేశం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు సంబంధించి శనివారం సాయంత్రి వివిధ సంస్థలు తమ సర్వేలను ప్రకటించాయి. వివిధ సర్వే సంస్థలు, మీడియా సంస్థలు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేసాయి. వివిధ సర్వేలు ప్రజల అభిప్రాయాలను సేకరించి వాటన్నిటి ఆధారంగా దేశంలో ఎవరు అధికారంలోకి రానున్నారో అంచనా వేశాయి. ముచ్చటగా మూడో సారి కూడా ఎన్డీఏ కూటమి అధికారం చేపడుతుందని దాదాపు అన్ని సర్వేల ఫలితాలు చెబుతున్నాయి. ఎన్డీఏ కూటమి గరిష్టంగా 390 స్థానాల్లో గెలిచే అవకాశాలు ఉన్నాయి. రిపబ్లిక్ - పీమార్క్, ఇండియా న్యూస్ డీ వెల్లడించింది. డైనమిక్స్, రిపబ్లిక్ భారత్ మ్యాట్రిజ్ చేసిన సర్వేలు 300 పైగా స్థానాలు కమలం పార్టీ గెలుస్తుందని చెబుతున్నాయి. సుదీర్ఘంగా ఏడు దశల్లో సాగిన సార్వత్రిక ఎన్నికల సమరం తుది పోలింగ్ శనివారం ముగిసింది. దీంతో ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ మళ్లీ ఎన్డీయేనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఊహిస్తున్నాయి. వరుసగా మూడోసారి మోదీ ప్రధాని పదవిని అధిరోహిస్తారని చెబుతున్నాయి. రిపబ్లిక్-పీ మార్క్, ఇండియా న్యూస్-డీ డైనమిక్స్, రిపబ్లిక్ భారత్ మొదలైన సర్వే సంస్థలు ఎన్డీయే కూటమి 350కి పైగా స్థానాలు సంపాదిస్తుందని ప్రకటించాయి. రిపబ్లిక్ భారత్-పి మార్క్ అంచనా ప్రకారం ఎన్డీయే 359 సీట్లు, ఇండియా కూటమి 154, ఇతరులు 30 సీట్లు గెలుచుకుంటారు. రిపబ్లిక్-మాట్రైజ్ ప్రకారం.. ఎన్డీయే 353-368 సీట్లు, ఇండియా కూటమి 118, ఇతరులు 43-48 సీట్లు గెలుచు కుంటారు. ఇండియా న్యూస్-డి-డైనమిక్స్ అంచనా ప్రకారం.. ఎన్డీయే 371 సీట్లు, ఇండియా కూటమి 125 సీట్లు, ఇతరులు 47 సీట్లు గెలుచుకుంటారు. అలాగే జన్‌కీ బాత్ సర్వే కూడా ఎన్డీయేకే ఓటు వేసింది. ఆ సర్వే ప్రకారం.. ఎన్డీయే 362-392 సీట్లు, ఇండియా కూటమి 141-161 సీట్లు, ఇతరులు 10-20 సీట్లు గెలుచుకుంటారు. ఎన్డీటీవీ పోల్స్ ఆఫ్ పోల్స్ ప్రకారం ఎన్డీయే 365 సీట్లు, ఇండియా కూటమి 142 సీట్లు, ఇతరులు 36 సీట్లు గెలుచుకుంటారు. టీవీ9 పోల్ స్ట్రాట్, పీపుల్స్ ఇన్‌సైట్ ఎగ్జిట్ పోల్స్ 2024 ఫలితాలను విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ స్థానాలకు సంబంధించి సంచలన సర్వే విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని 25 పార్లమెంట్ నియోజకవర్గాలతో పాటు తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు సంబంధించిన అంచనాలను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ లోని 25 లోక్ సభ స్థానాలకు ఎన్డీయే కూటమికి 12 స్థానాలు స్థాయని అంచానా వేసింది. అందులో తెలుగుదేశం పార్టీకి 9 స్థానాలు కైవసం చేసుకోగా.. జనసేనకు 1, బీజేపీకు 2 స్థానాలు వస్తాయని పేర్కొంది. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్ఆర్సీపీకి 13 స్థానాలు వస్తాయని

తెలిపింది. తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు 8 సీట్లు సాధిస్తుందని తెలిపింది. అలాగే బిజెపికి 7, బీఆర్ఎస్ 1, ఎంఐఎం 1 స్థానంలో విజయం సాధించనున్నట్లు తెలిపింది. ఆరా మస్తాన్ సర్వే ప్రకారం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి 6 నుంచి 8 పార్లమెంట్ స్థానాలు వస్తాయన్నారు. ఇక బీజేపీకు 8 నుంచి 9 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటుదని తెలిపింది. ఇతరులకు 1 స్థానం అని ప్రకటించింది. అందులో బీఆర్ఎస్, ఎంఐఎంలకు ఎవరికైనా రావొచ్చు అని ÷బుతున్నారు. ఇదే ఆరా మస్తాన్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఖచ్చితమైన అంచనాలను వెలువరించారు.

# తిరోగమన దిశలో కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

నిరసిస్తున్నాను. 1969 నుంచి ఐదు దశాబ్దాలు, భిన్నదశలలో, భిన్నమార్గాలలో ఉద్యమ ప్రస్థానం సాగింది. తెలంగాణ ఉద్యమాన్ని కాంగ్రెస్ రక్తసిక్తం చేసిందనేది మీరు దాచేస్తే దాగని సత్యం. 1952 ముల్కీ ఉద్యమంలో సిటీ కాలేజీ విద్యార్థులపై కాల్పులు జరిపి నలుగురు విద్యార్థుల ప్రాణాలు పొట్టన పెట్టుకున్నది ఆదిగా.. కాంగ్రెస్ క్రూర చరిత్ర కొనసాగింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవం ఒక ఉద్విగ్న, ఉత్తేజకరమైన సందర్భమే. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని భారాస, తెలంగాణ వాదుల అభిప్రాయంగా ఉందని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేడుకల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని వెల్లడించారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్ పోకడలను నిరసిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అవతరణ సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితమని, అమరుల త్యాగాల పర్యవసానమనీ కాకుండా.. కాంగ్రెస్ దయాభిక్షగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ భావ దారిద్ర్యాన్ని నిరసిస్తున్నానని చెప్పారు. ఇకనైనా వైఖరిని మార్చుకుని సంక్షేమానికి పాటుపడాలని సూచించారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో 369 మంది ముక్కుపచ్చలారని యువకులను కాల్చి చంపిన కాంగ్రెస్ దమననీతికి సాక్ష్యమే గన్‌పార్క్ అమరవీరుల స్థూపమని కేసీఆర్ తెలిపారు. ఆ స్థూపాన్ని కూడా ఆవిష్కరించుకోనివ్వకుండా అడ్డుపడిన కాంగ్రెస్ కర్కశత్వం తెలంగాణ చరిత్ర పుటల్లో నిలబడిపోయిందని అన్నారు. మలిదశ ఉద్యమంలోనూ వందలాది మంది యువకుల ప్రాణాలను బలిగొన్న పాపం నిశ్చయంగా కాంగ్రెస్ పార్టీదే అని తెలిపారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని సరిదిద్దడానికి జరిగిన చారిత్రాత్మక ప్రయత్నమే టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం అని చెప్పారు. పార్లమెంటరీ రాజకీయ పంథాలో, శాంతియుత మార్గంలో తెలంగాణ సాధన లక్ష్యంగా టీఆర్ఎస్ ఏర్పడటం తెలంగాణ ఉద్యమంలో మేలుమలుపు అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపైనా ఆ లేఖలో కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జై తెలంగాణ అనే నినాదాన్ని పలకలేదని.. తెలంగాణ ప్రజలకు ప్రాణ సమానమైన జై తెలంగాణ నినాదాన్ని నోటినిండా పలకలేని మీ మానసిక వైకల్యాన్ని ప్రజలు ఆక్షేపిస్తున్నారని తెలిపారు. ఇక ముందైనా తెలంగాణ వ్యతిరేక మానసికత నుంచి బయటపడి జై తెలంగాణ అని నినదించే వివేకాన్ని తెలంగాణ సమాజం మీ నుంచి కోరుకుంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి అయ్యి ఆరు నెలలవుతున్నా ఇప్పటివరకు తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని సందర్శించకుండా, శ్రద్ధాంజలి ఘటించకుండా తెలంగాణ మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. మీ ప్రవర్తనతో, మీ పార్టీ ప్రవర్తనతో కాంగ్రెస్ ఇప్పటికీ మారలేదు.. ఇక మారదు.. ఇక ముందు మారే అవకాశం లేదని స్పష్టమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమన దిశగా తీసుకుపోతున్నది ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉత్సవాల్లో కేసీఆర్ పాల్గొనడం సమంజసం కాదని.. బీఆర్ఎస్ పార్టీతో సహా ఉద్యమకారులు, తెలంగాణ వాదులు అభిప్రాయంగా ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న మీ వికృత పోకడలను నిరసిస్తూ.. మీరు నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని తెలియజేయడానికి విచారిస్తున్నామని అన్నారు. ఇక ముందైనా ఇటువంటి వైఖరిని మానుకొని నిజమైన ప్రగతి కోసం, సంక్షేమం కోసం ప్రయత్నిస్తారని, ఎన్నికల వాగ్దానాలన్నీ త్వరగానే నెరవేరుస్తారనీ ప్రజల మన్ననలు పొందుతారని ఆశిస్తున్నామని లేఖలో పేర్కొన్నారు.

# స్వర్గీయ లక్ష్మీబాయికి ఎంపీ వద్దిరాజు నివాళులు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్ ధర్మపత్ని, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ వినయ్ కుమార్ మాతృమూర్తి లక్ష్మీబాయి మృతి తీవ్ర బాధాకరం అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఎంపీ రవిచంద్ర శనివారం మధ్యాహ్నం రంగారెడ్డి మామిడిపల్లిలోని వినయ్ కుమార్ నివాసానికి వెళ్లి లక్ష్మీబాయి చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.వినయ్ కుమార్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, లక్ష్మీబాయి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.అలాగే,ఎంపీ వద్దిరాజు సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,మరిశెట్టి రాఘవయ్య,ఆది విష్ణుమూర్తి,కూసం శ్రీనివాసులు,గుండ్లపల్లి శేషగిరిరావు,వేం రామచంద్రారెడ్డి, జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు లక్ష్మీబాయి చిత్రపటానికి పూలు జల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

# పొంగులేటి పై చేస్తున్న విషప్రచారాన్ని ఖండిస్తున్నాం

-ప్రజాదరణను ఓర్వలేకనే పసలేని ఆరోపణలు
-ప్రజాక్షేత్రంలో వచ్చి మాట్లాడాలి
-సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.పిడమర్తి.రవి. వక్కలగడ్డ.చంద్రశేఖర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ ప్రజాబంధువు, అందరివాడు పొంగులేటి శ్రీనన్న పై ఇటీవల కొందరు కావాలని అసత్య ప్రచారం చేస్తున్నారు. శ్రీనన్న అంటేనే కుల,మతాల రహితంగా అందరినీ ఆదరించి,కుటుంబంలో ఒక సభ్యునిగా గౌరవించే వ్యక్తి అని అన్నారు. వస్తున్న ప్రజాదరణను ఓర్వలేని కొందరు కోవర్టులు ,తల్లిపాలు తాగి, రొమ్ముగుద్దె చిల్లర నాయకులు, ఫేక్ పేర్లతో, కొన్ని కులాలపేర్లు పెట్టి, శ్రీనన్నను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు. ఎటువంటివారు, వ్యక్తిత్వం తెలిసినవారందరికీ తెలుసునని అన్నారు.అన్నా అంటే నేను ఉన్నాను అని పలికే మహోన్నతమైన,ఆపదలో ఆపద్బాంధవుడుగా ఉన్న వ్యక్తిపై నీచపు ఆరోపణలు మానుకోవాలని తెలిపినారు. శ్రీనన్న పై జరుగుతున్న విషప్రచారాన్ని ఖండిస్తూ, దమ్ము, ధైర్యం ఉంటే, పబ్లిక్ గా వచ్చి వారు చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని,నోరును అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.వారిపై లీగల్ గా చర్యలు తీసుకొనే విధంగా వచ్చే వరకు తెచ్చుకోవద్దని,ఇటువంటి ఆరోపణలు పుణారావృతం కాకుండా సూచుకోవాలని వారిని కోరారు.

# మత్స్యాద్రిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన
అతి పురాతనమైన ఎంతో,మహిమాన్వితమైన చాలా పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి క్షేత్రం ఈ క్షేతంలో శ్రీ హనుమత్ జయంతి సందర్భంగా శనివారం దేవస్థానంలో శ్రీఅభయఆంజనేయస్వామివారికి 108 కళాశాలతో పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమము, అలాగే అంగరంగ వైభవంగా భక్తజన సందోహముతో శ్రీఅభయ ఆంజనేయ స్వామివారికి నాగవల్లీదలార్చన,(ఆకుపూజ), సింధూరార్చన,విశేష పుష్పార్చన,జరిపి అశేష భక్తవాహినితో భజనలతో,స్వామివారి నామ సంకీర్తనలతో శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి పల్లకీ సేవ జరిగింది.అలాగే



భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అలాగే మేకలబండదగ్గర ఉన్నటువంటి 40 ఫీట్ల విరాట్ ఆంజనేయ స్వామి విగ్రహ దాత గుత్తా జితేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి రేకుల మంటపాన్ని ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయకార్యనిర్వహణాధికారి,శ్రీ సల్వాది మోహన్,బాబు,పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ దాత శ్రీనివాస్,దంపతులు,ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి పూజలు నిర్వహించిన భక్తులు





**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం రోజు దేవాలయం చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్ హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించినారు. తిమ్మాపూరం గ్రామంలో హనుమాన్ భక్తులు పూజారిచే ప్రత్యేక పూజలు చేశారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలకు తరలివెళ్లిన బిఆర్ఎస్ మహిళా శ్రేణులు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం:**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ పిలుపు మేరకు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఆత్మకూరు(ఎం)మండలం నుండి బిఆర్ఎస్ మహిళా శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అమరవీరులకి కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తామని తెలిపారు. తరిలీవెళ్ళిన వారిలో మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ, మహిళ నాయకురాల్లు కోల యాదలక్ష్మి గుండు సునీత, కోలా సరూప, ఎలిమినేటి అంజమ్మ, మల్ల మండమ్మ, కోల శిరీష, కోల నవనీత తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

# ఘనంగా టిజేయు జిల్లా లీగల్ అడ్వైజర్ రహీం జన్మదిన వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ లీగల్ అడ్వైజర్, అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎంఎ రహీం జన్మదినం సందర్భంగా శనివారం రోజు వారి నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యునియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహమాన్,షేక్ రషీద్,శ్రీనివాస్,రమేష్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి కాలనీలో ప్రారంభం అయిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు

-కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి కాలనీ( ఎయిర్టేల్ టవర్ ప్రాంతం) ప్రజల ఇంటి అవసరాలకు అనుగుణంగా కుళాయి/నల్లా నీళ్లు రాకపోవడంతో సమస్య పరిష్కారానికి తాజా మాజీ స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ పలుమార్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకెల్లగా వారి ఆదేశాల మేరకు జడ్పీటీసీ నరేందర్ గుప్తా జిల్లా పరిషత్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 16,50,000 రూపాయల నిధులు మంజూరీ చేయించడం నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. కాలనీ వాసుల కోరిక మేరకు ఇటీవల అండర్గ్రౌండ్ డ్రైనేజీ కూడా వేయడం జరిగింది. నిధుల మంజూరు కోసం సహకరించిన రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యకి జడ్పీటీసీ నరేందర్ గుప్తాకి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ కి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.


# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/భువనగిరి**
నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో ఏటేల్లి అండమ్మ మరణించడం జరిగింది.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సొంత నిధులతో కుంభం పౌండేషన్ ద్వారా 5,000/వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పీసరి వెంకటరెడ్డి కార్యదర్శి చిన్నం స్వామి ఉపాధ్యక్షులు వలమాల బిక్షపతి మరియు నాయకులు ఆరూర్ వెంకటయ్య కొంతం లక్ష్మయ్య ఆరూరి శ్రీనివాస్ ఏటెల్లి చంద్రయ్య రాములు చేకూరి కృష్ణ మంద మచ్చ గిరి యాదయ్య మల్లేష్ అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు తప్పవు






**పినపాక /తరంగాలు**
మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం కరకగూడెం మండల కేంద్రంలో పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జూన్ 1 నుంచి నూతన వాహన చట్టం ప్రకారం మైనర్లు వాహనాలు నడిపితే భారీగా జరిమానాలు విధిస్తామని, తల్లిదండ్రులపై సైతం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతిరోజు పోలీస్ తనిఖీలు చేపడతామన్నారు

# శిధిలావస్థకు చేరిన బస్టాండ్ పరిశీలన..

**తరంగాలు -నాగిరెడ్డిపేట్**
నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గల శిధిలావస్థకు చేరిన బస్టాండ్ ను శనివారం రోజు జడ్పిటిసి సభ్యుడు మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో గల బస్టాండ్ శిధిలావస్థకు చేరిన సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు బస్టాండ్ లోకి రాలేకపోతున్నారని అదేవిధంగా బస్సులు కూడా బస్టాండ్ లోనికి రావడం లేదని రోడ్డుపైనే నిలబడి వెళ్ళిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ఉండాల్సిన బస్సులు రోడ్డుపైనే నిలుస్తున్నాయని బస్టాండ్ లోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డు రోడ్డుకు అడ్డంగా ఉందని ఆయన అన్నారు. ఈ విషయంపై బాన్సువాడ డిపో మేనేజర్ ఫిర్యాదు

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఘనంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

-అంగవైకల్య బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ
-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు
-భారీ సంఖ్యలో రక్తదానం చేసిన కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
మునుగోడు,శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం చౌటుప్పల్ లక్కారం క్యాంప్ ఆఫీస్ లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రక్తదాన శిబిరం,పలు సేవా కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా,నిర్వహించారుఈ సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి పలువురికి బ్రెడ్లు,పండ్లు పంపిణీ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమం అనంతరం నరాల బలహీనత, వెన్నుముక అంగవైకల్యం గల బాధితులైన 36 మందికి నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు,మాట్లాడుతూ,మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేద ప్రజలకు దేవుడని ఎంతోమంది కి కూడు,గూడు కల్పించిన నాయకుడని అలాంటి నాయకుడు మనకు ఎమ్మెల్యేకు ఉండడం గర్వకారణం అని అన్నారు.ఈ పుట్టినరోజు సందర్భంగా వెంకటేశ్వర స్వామి, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి, వేములకొండ రాజన్న ఆశీస్సులతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,జడ్పిటిసి సభ్యులు చిలుకూరు ప్రభాకర్ రెడ్డి,మండల పరిషత్ అధ్యక్షులు తాడూరు వెంకట్ రెడ్డి, మునుగోడు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజ్ గౌడ్, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, నారాయణపురం ఎంపీపీ గుత్త ఉమాదేవి,వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మాజీ ఎంపీపీ వాకుండోత్తు బుజ్జి,నారాయనపురం మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, చౌటుప్పల్ కౌన్సిలర్లు, ఉబ్బు వరమ్మ వెంకటయ్య,కొయ్యడ సైదులు గౌడ్,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, బోడిగే అరుణ బాలకృష్ణ,అంతటి విజయ బాలరాజ్,సందగళ్ళ విజయ సతీష్,ఎండి బాబా షరీఫ్, బండమీద మల్లేశం, కోర్రగోని లింగస్వామి, నాయకులు చేనుగుని అంజయ్య,గుండు మల్లయ్య,పాశం సంజయ్ బాబు,ఎండి హన్ను బాయ్, మొగుదల రమేష్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, బొంగు జంగయ్య గౌడ్, బత్తుల విప్లవ,జిల్లా వెంకటేశం,కంది భూపాల్ రెడ్డి, వరకాంతం జంగారెడ్డి, సురివి శీను,మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి,కొండూరు వెంకటయ్య,చింతల సాయిలు,వీరమల్ల సత్తయ్య,గోషిక వినయ్,దీపరాజు,గుర్రం కొండల్,బక్క శ్రీనాథ్, జాల మల్లేష్,సురివి శ్రీనివాస్ గౌడ్,బొమ్మ మైసయ్య,దోర్నాల శ్రీనివాస్ నేత,తీగుళ్ల చంద్రయ్య,కోమటిరెడ్డి అచ్చిరెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ,పెద్దగోని రమేష్ గౌడ్,మాధవుని శేఖర్ గౌడ్,రాచకొండ భార్గవ్,ఊదరి నరసింహ,ఊదర్ శ్రీనివాస్,కరెంటుతు శ్రీను నాయక్,పిల్ల మరి శ్రీనివాస్,సిద్దిపేట శేఖర్ రెడ్డి,ఎండి ఖాయం,నల్ల నరసింహ,కేతరాజు అచ్చయ్య,పందుల రాజేష్,రావుల స్వామి,యాస నరసింహారెడ్డి,నల్ల నరేందర్ రెడ్డి,చింతల రవీందర్ రెడ్డి,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు,600 మంది పైగా భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గన్నవరం గ్రామం ఎస్సీ కాలనీలో నీళ్ల అవస్థలు

-పట్టించుకోని అధికారులు
-ట్యాంక్ గేట్ వాల్ గుంటలో కొద్దిగా ఉన్న నీళ్లు తోడుకుంటున్న ప్రజలు



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో
ఖమ్మం జిల్లా వైరా మండలం గన్నవరం గ్రామం : పేరుకి పెద్ద ఊరు,తలపండిన రాజకీయ నాయకులు వున్న ఊరు,మా వెనక ఫలాన రాజకీయ నాయకులు ఉన్నారు అని ఘీంకారాలు పలికే నాయకులు వున్న ఊరు, కానీ ఎప్పుడూ గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం పట్టించుకున్న పాపాన లేదు, త్రాగునీటి కోసం ప్రజలు కిలోమీటర్ల కొద్ది నడిచి అవస్థలు పడాల్సిన పరిస్థితి... గుక్కెడు మంచినీళ్లు లేక గొంతు ఆరిపోతున్న ముసలి అవ్వ తాతలు పస్తులు తోనే పడుకోవాల్సిన దుస్థితి... నాలుగు డొంకలు వరకు నడవలేక ఉమ్మి మింగి గొంతు తడుపుకోవాల్సిన పరిస్థితి నీరు అరకొరే... రైతన్నలు వర్షం కోసం ఎదురు చూసినట్లు,నీరు ఎప్పుడొస్తాయా అని కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసే దుస్థితి.పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోతే, ప్రశ్నించాల్సిన నాయకులు ప్రశ్నించకపోతే ప్రజలు ఈలాంటి కష్టాలనే ఎదురుకోవాల్సిందే. అందుకే సమయం వచ్చినప్పుడు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన అవసరం వుంది. గుర్తుంచుకోండి ప్రజలారా రాబోయే స్థానిక ఎన్నికల్లో పని చేసే నాయకులకు మాత్రమే పట్టంకట్టండి. కొన్ని సంవత్సరాలుగా నీళ్ల కోసం ఇదే ఇబ్బందులు పడుతున్నారు గ్రామ ప్రజలు.

# హసీల్దార్ కార్యాలయం ఎదుట పురుగుల మందుతో రైతుల ధర్నా

- కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరి పట్ల నిరసన
- తమ భూముల్లో కరెంటు పనులు ఎలా ఆపుతారని అధికారుల నిలదీత
-అన్ని సరిగ్గానే ఉన్నాయంటూనే మళ్లీ సర్వేలు ఎందుకని ప్రశ్న



తరంగాలు – కమ్మర్ పల్లి
మండలంలోని చౌట్ పల్లి గ్రామానికి చెందిన రైతులు, మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు శనివారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట అధికారుల వైఖరి, అధికార పార్టీ నాయకుడి వైఖరిని నిరసిస్తూ పురుగుల మందు డబ్బాతో ధర్నాకు దిగారు. తమ భూముల్లో పంటలు పండించేందుకు అవసరమైన విద్యుత్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్యాయంగా అడ్డుకుంటున్నారని నిరసిస్తూ రైతులు పురుగుల మందు డబ్బా చేత పట్టుకొని న్యాయం జరగకపోతే ఆత్మహత్యలు చేసుకుంటామని చేసిన ఈ నిరసన కలకలం సృష్టించింది. బాధితులు, తహసిల్దార్ ఆంజనేయులు పేర్కొన్న ప్రకారంగా వివరాలు ఇలా ఉన్నాయి%ొ%. మండలంలోని చౌట్ పల్లి కి చెందిన మాజీ సర్పంచ్ మారు శంకర్ కుటుంబం తోపాటు మరో రెండు రైతు కుటుంబాలు మండలంలోని చౌట్ పల్లి పక్కనే గల అమీర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్ 73లో గల 20 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. గతంలో ఈ భూమిపై వివాదం నెలకొనగా రెవిన్యూ, అటవీ శాఖ ఉన్నతాధికారులు జాయింట్ సర్వే నిర్వహించి మాజీ సర్పంచ్ శంకర్, సదరు రైతులకే ఈ భూమి చెందుతుందని తెలిసి చెప్పారు. ఈ భూమి విషయంలో ఎలాంటి వివాదం కూడా లేదని తేల్చారు. అనంతరం ఈ భూముల్లో అభివృద్ధి పనుల క్రమంలో విద్యుత్ స్తంభాలు, లైన్ పనులు చేసుకుంటున్నారు. శనివారం ఉదయం విద్యుత్ అధికారులు విద్యుత్ పనులకు రాకపోవడంతో రైతులు బషీరాబాద్ ట్రాన్స్కో ఏఈ కృష్ణను ఫోన్ చేసి అడిగారు. సమాధానంగా ఈ భూమిలో పనులు చేసేందుకు కరెంటు సిబ్బంది ఎందుకు తొందర పడుతున్నారు.. ఆ భూములపై ఫిర్యాదు వచ్చింది అని తహసిల్దార్ ఫోన్లో చెప్పడంతో తాము పనులకు రాలేదని ఏఈ వివరించాడు. దీంతో తీవ్ర ఆందోళన చెందిన రైతులు వారి కుటుంబ సభ్యులతో తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బాతో ధర్నాకు దిగారు. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న పాత్రికేయులకు, కార్యాలయానికి పనుల మీద వచ్చిన జనాలతో వారి గోడు వెల్లబోసుకున్నారు. ఉన్నతాధికారులే జాయింట్ సర్వే చేసి ఎటువంటి సమస్య లేదని తేల్చాక%ొ% విద్యుత్ అధికారులు అనుమతులు కూడా ఇచ్చాక బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ ఈ భూమి వివాదంలో ఉందని, అక్రమంగా ఆక్రమించుకున్నదని అటవీ మంత్రి కొండ సురేఖకు తప్పుడు ఫిర్యాదు చేశాడని బాధిత రైతులు చెప్పారు. దీంతో మంత్రి కొండ సురేఖ ఎండార్స్ చేసి ఇచ్చిన కాగితం ఆధారంగా తహసిల్దార్ విద్యుత్ లైన్ పనులు ఆపించాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఇబ్బందులపాలు చేయడానికే మరోసారి సర్వే చేస్తామంటున్నారని వాపోయారు. సమాచారం అందిన ఎస్ఐ రాజశేఖర్ తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని ధర్నా చేస్తున్న రైతులకు నచ్చజెప్పి కార్యాలయం లోపలికి తీసుకెళ్లారు. చర్చల సందర్భంగా సైతం తహసిల్దార్ మాట్లాడుతూ ఇప్పటికీ సదరు రైతుల పక్షాన అన్ని పత్రాలు, అనుమతులు సక్రమంగానే ఉన్నాయని, వివాదం ఏమి లేదంటూనే మంత్రి నుండి ఎండార్స్మెంట్ వచ్చింది కాబట్టి ఉన్నతాధికారులకు నివేదించక తప్పడం లేదని పేర్కొనడం కోసం మెరుపు.

# పల్లెర్ల జిపఉపాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :
ంయాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి బ్యాచ్ 2000 -2001సంవత్సరం విద్యార్థులు శనివారం రోజు లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముందుగా ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి అక్కడ తాము నేర్చుకున్న విద్యను గురువులు అందించిన క్రమశిక్షణను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులందరూ వారి గురువులను ఘనంగా సత్కరించడం జరిగింది.గత స్మృతులు నెమరు వేసుకుంటూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఎల్బీ తండా భవన నిర్మాణ కార్మికులు సిఐటియులో చేరిక..




తరంగాలు న్యూస్ పెద్దవంగర....
మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం లొట్లబండ తండా (ఎల్బీ తండా) గ్రామానికి చెందిన 20 మంది భవన నిర్మాణ కార్మికులు బాలు, సోమ్లా, లింగ్యా, తిరుపతి, కిషన్, ఈర్యా, అజ్మీర్, నరేష్, రాజేందర్, నవీన్, శ్రీను, మోహన్ (కండ్యా), యాకూబ్, తారాచంద్, బాలాజీ, తదితర భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు అనుబంధం) లో పెద్దవంగర సిఐటియు మండల కార్యదర్శి రాపోలు వీరన్న ఆధ్వర్యంలో మూకుమ్మడిగా చేరారు. చేరిన వారికి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, జమ్ముల శ్రీనివాస్ లు సిఐటియు కండువాలు కప్పి సాదరంగా సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులంతా సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు. అసంఘటిత కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల హక్కులను కాపాడేందుకే సిఐటియు నిరంతర పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, తిమ్మిడి రవి, సంపత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మలన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



తరంగాలు ఆమనగల్
శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని శనివారం వేకువజామున కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, మాదవి దంపతులు దర్శించుకున్నారు. శ్రీశైల దేవస్థానాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేలను ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సన్మానం చేశారు. అనంతరం వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేలను ఆలయ వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

# వరద కాలువలో మృతదేహం లభ్యం

తరంగాలు మోర్తాడ్



మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల వరద కాలువలో శనివారం మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. వర్ధకాలువలో మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై అక్కడికి వెళ్లి పరిశీలించగా మండల కేంద్రానికి చెందిన కూరగాయల సుధాకర్ 34 గత కొంతకాలం నుండి మధ్యాహ్నం తాగడానికి డబ్బులు లేక వర్ధకాలువలో శుక్రవారం దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. సుధాకర్ భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

## బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



ఆమనగల్లు - తరంగాలు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమంగల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్ ఆవరణలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర పార్టీ నాయకులు ఉద్యమ కారులతో కలిసి నివాళులర్పిచి క్యాండిల్ నిర్వహించిన జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్ తెలంగాణ అమరవీరుల బలిదానం పుణ్యమే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆనాడు ఉద్యమకారులు జేఏసీ నాయకులు చేసిన కృషి తెలంగాణ చరిత్రలో మరువలేనిదని జడ్పీటీసీ అనురాధ పత్య నాయక్ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,చలిచీమల సతీష్,భయ్యా దేవేందర్, వడ్డెమోని శివ కుమార్, శివ, భీమయ్య,మరి యువకులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ విత్తన వివరాలను వెల్లడించాలి

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చంద్రయ్య**



వనపర్తి తరంగాలు

వనపర్తి జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు అందుబాటులో ఉన్న విత్తన వివరాలను రైతులకు వెల్లడించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జె చంద్రయ్య జిల్లా కలెక్టర్ ను, జిల్లా వ్యవసాయ అధికారులను కోరారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో పత్తి విత్తనాలు కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆ ప్రభావం జిల్లా రైతులపై ఉందన్నారు. రైతులు వరి, వేరుశనగ ,మొక్కజొన్న ఆముదం, పత్తి, కంది తదితర పంటలు సాగు చేస్తానన్నారు. రోహిణి కార్తి రావటంతో బోర్ల కింద వరి నార్లు పోసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారన్నారు. జిల్లాలో రైతులు ఏ ఏ పంటలు ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారు, ఎంత విత్తనం అవసరం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న విత్తనం ఎంత అన్న వివరాలు ప్రకటించాలన్నారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిస్తే రైతుల్లో ఆందోళన ఉండదన్నారు. కృత్రిమ కొరత సృష్టించి విత్తన డీలర్లు, వ్యాపారులు అధిక ధరకు రైతులకు అంటగట్టే ప్రమాదం తప్పుతుందన్నారు. నకిలీ, కల్తీ, విత్తనాలు నానాటికి పెరుగుతున్నాయని రైతులు నష్టపోతునే ఉన్నారన్నారు. మండల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు, ఎమ్మార్వోలు ప్రతినిత్యం విత్తన దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. విత్తనాలను అధిక ధరకు అమ్మకుండషాపుల వద్ద ధరలను నోటీసు బోర్డులపై పెట్టేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ, కల్తీ విత్తనాల అమ్మకం దారులు, బ్లాక్ మార్కెటీర్లపై పీడీ యాక్ట్ కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలన్నారు. పచ్చిరొట్ట ఎరువు కోసం జీలుగా, జనుము, పెసర విత్తనాలను 60 శాతం సబ్సిడిపై ఇస్తున్నామని చెబుతున్నారని జీలగ తప్ప ఇతర విత్తనాలు ఇవ్వటం లేదన్నారు. రైతుల డిమాండ్కు తగ్గ పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతుల సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ గోపాల్పేట మండల మాజీ కార్యదర్శి శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరులకు నివాళులు అర్పించిన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**-ఒక్కడిగా బయలు దేరి కె.సి.ఆర్ కు సైన్యాధిపతిగా నిలిచిన నీళ్ళ నిరంజనుడు**

**-నిరంజనుడి ముకుళిత హస్తాలతో అమరుల కుటుంబాలకు అశ్రునివాళ్లి**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గన్ పార్క్ దగ్గర అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అలనాటి ఉద్యమస్మృతులను తలుచుకొని చలించిపోయారు. ఈ సందర్భంగా గుప్పెడు మందితో బయలు దేరి తెలంగాణ బానిస బతుకుల విముక్తి కోసం బయలు దేరిన కె.సి.ఆర్ కు అండగా నిలవడం నా అదృష్టమని అన్నారు ఆంధ్ర కుట్రలు,ఎన్నో నిర్బంధాలు మరెన్నో అవమానాలు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర సాదనే లక్ష్యంగా శూన్యంలో సునామీ సృష్టించిన కె.సి.ఆర్ కృషి చరిత్ర సృష్టించిందని రాష్ట్ర సాధనలో నా భాగస్వామ్యంతో నా జీవితం ధన్యంఅయిందని అన్నారు కె.సి.ఆర్ కలలు గనీ 10ఏండ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపారు అని అటువంటి త్యాగ నిరతినీ అమరవీరుల త్యాగ ఫలితంను గుర్తించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వక్రభాష్యాలు చెబుతూ ప్రజలని వచ్చించే పరిపాలన పట్ల వ్యతిరేకతతో కొనసాగుతున్న ఈ ప్రభుత్వం నిర్వహిస్తున్న వేడుకలకు బి.ఆర్.ఎస్ బహిష్కరించిందని అన్నారు. కె.సి.ఆర్ నాయకత్వములో మూడు రోజుల పాటు ఆవిర్భావ దినోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆయన అన్నారు. అనంతరం కె.సి.ఆర్ నిరహించిన క్యాండిల్ ర్యాలీలో సంఘీభావంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు...



కుత్బుల్లాపూర్-తరంగాలు

ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

# ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ - తరంగాలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అలుపెరుగని పోరాటాలు, బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాల్ని స్మరించుకునే ఆవిర్భావ దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యం ఉందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి ఈ సందర్భంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికీ సమానంగా అందినప్పుడే అమరులకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు, సకల జనులకు, ప్రత్యేక రాష్ట్ర అకాంక్షను గౌరవించి మద్ధతు



తెలిపిన ప్రతీ ఒక్కరికీ, తెలంగాణ కలను సాకారం చేసిన సోనియా గాంధీకి ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని అన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మహనీయుల ఆశయ సాధనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. అన్నివర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతున్నదని వివరించారు. యావత్ తెలంగాణ సమాజం యొక్క మనోభావాలకు అనుగుణంగా, ప్రజా సంఘాలు, పౌర సంస్థలు, ఉద్యోగ సంఘాలతో సంప్రదిస్తూ... వారి అభిప్రాయాలను గౌరవిస్తూ... ప్రజాస్వామిక పాలనను అందిస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ఒరవడిని సృష్టించిందని పునరుద్ఘాటించారు.

## తీర్థయాత్రలకు బయలుదేరిన హనుమాన్ భక్తులు

**-శుభాకాంక్షలు తెలిపి సాగనంపిన మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్**



వనపర్తి -తరంగాలు

వనపర్తి పట్టణానికి చెందిన పలువురు హనుమాన్ మాలాధారణ భక్తులు శనివారం తీర్థయాత్రలకు బయలు దేరారు. 41 రోజుల దీక్షల అనంతరం స్థానిక చింతల హనుమాన్ దేవాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలాధారణ స్వాములకు ఇరుముడి కట్టి సాగనంపారు. పలువురు భక్తులు స్వాములకు కానుకలు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక వాహనాలలో తీర్థయాత్రలకు తరలివెళ్లారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో ఈటల

కుత్బుల్లాపూర్ తరంగాలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెంకటేశ్వర కాలనీ వెస్ట్ మరియు జైరాం నగర్ లలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా హాజరయిన మాజీ మంత్రి ఈటల రాజేందర్ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో నర్సింహా రెడ్డి, సతీష్ చక్రవర్తి, కృష్ణవేణి,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, సాయిలు, శ్రీను ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి,మహేష్ గౌడ్, బాబీ నీలా,వర్మ, శ్రవణ్,శివ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ఆమనగలు తరంగాలు

హనుమాన్ జయంతి సందర్భంగా అమనగల్లు మున్సిపాలిటీ అంతిరింతిరి కొండ ప్రసానంజనేయ దేవాలయంలో అభిషేకం యజ్ఞం చేసిన ఆలయ కమిటి సభ్యులు కార్యక్రమంలో పబ్బు పరమేశ్ గౌడ్ దుడ్డు ఆంజనేయులు యాదవ్ ఉప్పల రాములు కర్నాటి సురేష్ దుడ్డు శ్రీశైలం ఉప్పల రామచంద్రయ్య దుడ్డు శ్రీశైలం బండ మల్లేష్ రేవలి కృష్ణ దుడ్డు విజయ్ కుమార్ దుడ్డు శ్రీశైలం దంపతులు పాల్గొన్నారు

# ఘనంగ ఎంఎల్ఏ రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





**-ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేసిన జెడ్ పి టి సి**

**మర్రిగూడ- తరంగాలు**

న్యూస్‌బీ మండల కేంద్రంలో మునుగోడు శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి ఘనంగ నిర్వహించారు. అందులో బాగంగా నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్ పి టి సి పాశం సురేందర్ రెడ్డి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆయన మునుగోడు ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో రక్తదానం చేశారు. ఆయన ఎంఎల్ఏ రాజ్ గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ,మండల ,మాల్ మాజీ మార్కెట్ ఛైర్మెన్ అనిల్ రెడ్డి, మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్,దామెర బీమణపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు, లెంకలపల్లి ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, మాజీ సర్పంచులు దండేటికర్ అనసూయ అంజయ్య, సక్కుబాయి బిచ్చు నాయక్, మాదెం శాంతమ్మ వెంకటయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మాస చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మేతరి యాదయ్య,నక్క తిరుపతయ్య, వెంకటంపేట బాలయ్య, బీమా నాయక్,మాదగోని శ్రీను గౌడ్, పందుల పాండు, మైలారపు గిరి, శంకర్, మరియు అన్ని గ్రామాల పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ ( జయంతి) జన్మదిన వేడుకలు

**-హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారికి సిందూర అభిషేకం చేసిన ఎంపీటీసీ సిలివేరు విష్ణు దంపతులు**



**మర్రిగూడ -తరంగాలు**

మర్రిగూడ మండలం దామెర బీమనపల్లి గ్రామంలో కొలువై ఉన్న ప్రజల ఆరాధ్య దైవమైన ప్రసన్నాంజనేయ స్వామి జయంతి సందర్భంగా యువనాయకుడు ఎంపీటీసీ సిలివేరు విష్ణు దంపతులు శనివారం కుటుంబంతో కలిసి సిందూర అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు సమృద్ధిగా పండాలని అయిరుఆరోగ్యాలతో చూడాలని భగవంతుణ్ణి ప్రార్థించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మునుగాల నాగిరెడ్డి, నడిమింటి శ్రీను, మునుగల వెంకట్ రెడ్డి, అంబల్ల రవి గౌడ్, వెంకటయ్య, అంతిరెడ్డి, కర్నాటి మహేష్ గౌడ్, సజ్జల భూషణ్ పంతులు, కొండూర్ శేఖర్ గుప్త, సిలివేరు దర్మేశ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**నారాయణఖేడ్ తరంగాలు**

గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసినట్లు ఖేడ్ డీఎ స్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధన్వార్ చౌరస్తాలోవీధిలో భాగంగా పెట్రోల్ నిర్వహిస్తున్నగా టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై అనుమానస్పదంగా తిరుగుతున్నా యేసయ్య, విటల్ ను తనిఖీ చేయగా బీదర్ తరలిస్తున్న ఐదు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నా%ఎ%రు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ రెడ్డి, మనూర్ ఎస్ఐ అంబ్రయ్య నాయక్ పాల్గొన్నారు.

## జంబి హనుమాన్ వద్ద ఎమ్మెల్సీ పూజలు



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు**

జగిత్యాల పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయం వద్ద శనివారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆయన సతీమణి అహల్యా దేవితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందించారు. కాగా జగిత్యాల పట్టణ నడిబొడ్డులో గల జంబి హనుమాన్ ప్రాంగణంలో ప్రతి హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కుటుంబ సమేతంగా జంబి హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుమారుడు తాటిపర్తి రామచంద్ర రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, వార్డు నాయకులు చిపెల్లి రవీందర్, మొగిలి గంగాధర్ తో పాటు కమిటీ సభ్యులు, పలువురు నాయకులు ఉన్నారు.

## ఇరుముడి కట్టిన ఆంజనేయ స్వామి భక్తులు



**తరంగాలు-నెల్లికుదురు**

మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్ల గ్రామంలో ఆంజనేయస్వామి కఠోరమైన దీక్షలు 21 రోజు నిర్వహించి ఇరుముడి కట్టి శనివారం కొండగట్టు ఆంజనేయస్వామి వద్దకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు గ్రామంలోని మెయిన్ వీధుల గుండా వెళ్తున్న గ్రామంలో గ్రామ భక్తులు వారి కాళ్ల వద్ద నీళు ళ్ళ పోసుకుంటూ నూతన కోరికలు కోరుకుంటూ భక్తజనులతో కలిసి బ్యాండ్ మేళాలతో కలిసి ఘనంగా ఊరేగించుకుంటూ వెళ్లారు. వారు 21 రోజు భక్తిశ్రద్ధలతో వారి కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి నేడు ఇరుముడి కట్టుకొని కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలో దేవాలయం వద్ద వారుముక్కిన మొక్కులు చెల్లించుకుంటూ నూతన కోరికలను కోరుకున్నారు. విధంగా గ్రామంలో ఒక పండుగ వాతావరణ నెలకొన్నది గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో వారిని పంపే కార్యక్రమం నిర్వహించారు.

# ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలి

**-కత్తుల లింగుస్వామి**



**మర్రిగూడ- తరంగాలు**

ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మర్రిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మర్రిగూడ ఎండిఓ గారికి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని, ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెమోరాండం ను సమర్పించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో క్రమేపి నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకపోయాయని వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి సిబ్బందిని పర్మనెంట్ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం దారుణమని వెంటనే ఉపాధి సిబ్బందిని పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు కేటాయించి కూలీలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు పెరుగుతున్న దరల కనుగుణంగా దినసరి కూలి 600 రూపాయలు ఇచ్చి, ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలని, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జోగు లక్ష్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, నీలకంఠం రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల లో హనుమాన్ జయంతి వేడుకలు.

**-అంగరంగ వైభవంగ హనుమాన్ జయంతి.**

**నేరేడుచర్ల-తరంగాలు**

శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోఅత్యంత భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా హనుమాన్ జయంతిని నిర్వహించారు. నేరేడుచర్ల పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా ఆలయ చైర్మన్ రాచకొండ రామ కోటేశ్వరరావు దంపతులు నిర్వహించారు. భక్తులు ఉదయం 6 గంటలకు ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు

వేద పండితులు శివ ప్రసాద్ శర్మ , ఓంకార్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూలతో అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ఇష్టమైన ఆకు పూజ లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సుందరకాండ శ్రీనివాస రావు హనుమాన్ చాలీసా పారాయణం ఏర్పాటు చేశారు. హనుమాన్ పారాయనం తో భక్తులను అలరించారు. జైశ్రీరామ్ జై హనుమాన్ నిదానంతో భక్తులు తరించిపోయారు. హనుమాన్ భక్తులకు వెంపటి వెంకన్న కరుణ దంపతులు కుమారుడు సంతోష్ మహా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం చేసిన సుందరకాండ శ్రీనివాసరావు దంప తులను ప్రసాదం అందించిన వెంపటి సంతోష్ దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామ కోటేశ్వరరావు శాలువాల తో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో పులిజాల రమణ రావు, రాచకొండ శేఖర్, వీరమల్ల సత్యనారాయణ, ఆకారపు వెంకటేశ్వర్లు, ఆకారపు సత్యనారాయణ, కొత్త లక్ష్మణ్, కొనటం ఆదిరెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, కందిబండ శ్రీను, జగనీ సురేష్, కుక్కడపు శ్రీను మాసట్టి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



**పెంచికల్ దిన్నె గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు**

**పెంచికల్ దిన్నె గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.**

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలో శనివారం శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ అర్చకుల పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం 8 గంటల నుండి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఎన్జీఓ సౌజన్యంతో ఆదివాసి ఆవాసాల్లో వెలుగులు



**పృథ్వి న్యూస్-తరంగాలు**

సమారిటన్ ఫర్ ది నేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో అటవీ ప్రాంతంలోని ఆదివాసీ ఆవాసాలు లో వెలుగులు నింపారు. అశ్వారావుపేట మండలం రేగళ్ళ గుంపులో నివాసం ఉంటున్న గుత్తి కోయిల ఆవాసాలు లో సమారిటన్ ఫర్ ది నేషన్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సౌజన్యం 6 సోలార్ విద్యుత్ దీపాలు,పెద్ద మిద్దె ,ఉడుములు బండ మధ్య గుంపులో నివాసం ఉంటున్న గొత్తికోయలు కు 60 వాటర్ వీల్స్ యస్ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో రూ. 2,40,000 లు వ్యయంతో శనివారం సమకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యస్ ఫౌండేషన్ సీఎస్ఆర్ బృందం, సమారిటన్ ఎన్జీఓ బృందం, అశ్వారావుపేట పవన్ కళ్యాణ్ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ పై విచారణ పేరుతో ఆసుపత్రి కార్మికులను పస్తులు ఉంచడం సబబు కాదు

-తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్
- మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ కు ఏఐటీయూసీ వినతి



**వనపర్తి - తరంగాలు**
వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు యంసిఎచ్ లో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్, సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు చెల్లించాల్సిన మూడు నెలల పెండింగ్ వేతనం చెల్లించకుండా అంబియన్స్ ఏజెన్సీ అక్రమాలపై జరుగుతున్న విచారణ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి బృందం జనరల్ ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుధ్య భద్రత పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ఆసుపత్రి కార్మికులకు సకాలంలో వేతనాలు అందించడంలో అంబియన్స్ ఏజెన్సీ నిర్వాహకులు తీవ్రమైన నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తూ కార్మికులను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులు వేతనాలు చెల్లించాలని ఇప్పటికే అనేక పర్యాయాలు ఏజెన్సీ నిర్వాహకులకు మొరపెట్టుకున్న ఫలితం లేదని అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళితే అంబియన్స్ ఏజెన్సీ అక్రమాలపై విచారణ జరుగుతున్నదని కొంత ఓపిక పట్టాలని అడిగిన ప్రతిసారి అంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోరి ఏప్రిల్ నెల వరకు వేతన బడ్జెట్ విడుదల చేసిన ఆస్పత్రి కార్మికులకు పస్తులు తప్పడం లేదని వాపోయారు. ఏజెన్సీ పై జరుగుతున్న అధికారుల విచారణకు సహకరిస్తామని కానీ మూడు నెలలకు వేతనాలు లేకపోవడం చేత ఇంటి అద్దెలు నెలవారి ఈఎంఐ లు, ఈనెల 12 నుంచి విద్యాసంస్థలు ప్రారంభమవుతున్నాయని పిల్లల ఫీజులకు కార్మికులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని కనుక మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రమేష్, ఏఐటియుసి నాయకులు జే. చంద్రయ్య, వరుణ్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలీ

-ఆర్డీఓ కే.మాధవి



**అచ్చంపేట - తరంగాలు**
ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలను ఉల్లంఘించరాదని, నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు దుకాణాల్లో కలిగి ఉండరాదని, విక్రయించరాదని అచ్చంపేట ఆర్డీఓ కే.మాధవి స్పష్టం చేశారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని సంతోష్ ట్రేడర్స్, ఓం సాయిరాం ట్రేడర్స్‌లను అచ్చంపేట మండల వ్యవసాయాధికారి కృష్ణయ్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, ఎరువుల షాపులలోని విత్తనాలు, ఫర్టిలైజర్స్‌లను నిశితంగా తనిఖీ చేసి ఎరువులను, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, నిబంధనలను ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఆమోదించిన నాణ్యమైన విత్తనాలను వ్యవసాయ శాఖ వారి గుర్తింపు పొందిన డీలర్లకు అందుబాటులో వుంచారని, వాటిని మాత్రమే రైతులు కొనుగోలు చేసి తమ పంటలను కాపాడుకోవాలని సూచించారు. రైతులు తాము కొన్ని విత్తనాలకు, ఫెస్టిసైడ్స్‌కు డీలర్ నుండి ఖచ్చితంగా రశీదు తీసుకొని, కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువుల సంచులను భద్రపరచుకోవాలని సూచించారు. గ్రామాల్లో వచ్చే అపరిచితులను నమ్మరాదని, వారి వద్ద నుండి ఎలాంటి విత్తనాలు కొనుగొలు చేయరాదని, అట్టి వారి వివరాలను వ్యవసాయ శాఖ, పోలీసు వారికి తెలుపాలని సూచించారు.. నకిలీ విత్తనాలను అరికట్టుటకై మండల స్థాయిలో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ వ్యవసాయ శాఖ ఏడీ, సీఐ లేదా డీఎస్పీ టీములతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.

## మాజీ లోక్సభ సభ్యులు మధుయాష్కి గౌడ్ కి ఘనస్వాగతం.



**శంషాబాద్ -తరంగాలు**
విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ విచ్చేసిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ లోక్సభ సభ్యులు శ్రీ మధుయాష్కి గౌడ్ కి శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ శ్రీ వజీర్ ప్రకాష్ గౌడ్ ఆయన తో శ్రీ అంతటి శ్రీనివాస్ గౌడ్, ఊరు పక్క రవికుమార్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బోనాల పండుగ



**ఉప్పునుంతల తరంగాలు**
నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల గ్రామంలో బోనాల పండుగ గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు . గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తిరిగి వచ్చి గ్రామంలోని దేవాలయంలో బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ . పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు

## లలిత హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి.



**కుత్బుల్లాపూర్ తరంగాలు** ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లో గల మహాదేవపురంలో లలిత హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మినిస్టర్ ఆఫ్ హెల్త్ , మెడికల్ , ఫ్యామిలీ వెల్ఫేర్ సైన్స్ అండ్ టెక్నాలజీ దామోదర్ రాజనర్సింహ మరియు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి గార్లతో కలిసి పాల్గొనడం జరిగినది. వంద పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని ఇక్కడ ప్రారంభించినందుకు హాస్పిటల్స్ సీఈవో డాక్టర్ జగదీశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అదే విధంగా పేద ప్రజలకి ఎప్పుడు తోడుండాలని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి ,జానకిరామ్ ,యాదగిరి రెడ్డి, నర్సింగ్ రావి నారాయణరెడ్డి నగర్ జనరల్ సెక్రటరీ రాజేందర్, దండే రాజు, అన్వర్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



**కుత్బుల్లాపూం-తరంగాలు**
సూరారం మరియు సుభాష్ నగర్ డివిజన్ బిజెపి నాయకులు నిర్వహించినటువంటి హనుమాన్ జన్మదినం సందర్భంగా సూరారం కట్ట మైసమ్మ అమ్మవారి దేవాలయం దగ్గర నుంచి సూరారం కాలనీ వరకు శోభయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి , అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, కుమార్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు సాయి నేత, రచ్చ చక్రధర్ ,మురళీకృష్ణ, పద్మ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నర లక్షలు ఎల్ఓసిని అందజేసిన ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు



**గోపాల్పేట్ తరంగాలు**
పేదలు అనారోగ్యం భారిన పడితే కార్పొరేట్ వైద్యం చేయించుకునే పరిస్థితి లేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి తెలిపారు. శనివారం గోపాల్పేట్ మండలం బుద్ధారం గ్రామానికీ చెందిన మద్ది శంకర్ గౌడ్ బంధువు వేముల గీతకు అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ వైద్యం అందించేందుకు రూ. 2,50,000 ల ఎల్ఓసి ని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక వైస్ చైర్మన్ జిల్లెల చిన్నా రెడ్డి బాధితురాలి కుమారునికి అందజేశారు. వైద్యానికి సహకరించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి బాధితురాలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధారం గ్రామానికీ గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచాల ఎల్లగౌడ్ , మైలారం ప్రవీణ్ కుమార్ , ఘనపురం మండలం రాచాల దర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పేదింటి ఆడబిడ్డ చదువుకు అండగా నిలిచిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్:



**కల్వకుర్తి - తరంగాలు** ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన ప్రజ్ఞ శ్రీ శేఖర్ కి ఇద్దరు అమ్మాయిలు అవ్వడంతో పెద్ద అమ్మాయి ప్రజ్ఞా శ్రీ ని పై చదువులు చదివించడం కొరకు ఆర్థిక స్థోమత లేక పోవడంతో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సంప్రదించగా వెంటనే స్పందించి హైదరాబాదులోని ఆకాష్ జూనియర్ (ప్రైవేట్) కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కళాశాలలో చేర్పించి అమ్మాయి పై చదువులకు సహకరించడం జరిగింది. తమ అమ్మాయి చదువుకు సహకరించిన ఉప్పల వెంకటేష్ కి అమ్మాయి తల్లిదండ్రులు శేఖర్ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, భాస్కర్ ,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో కసిరెడ్డి


**కల్వకుర్తి- తరంగాలు**
రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కడ్తాల పట్టణంలో ఉదయం 9:15, ఆమనగల్ పట్టణంలో ఉదయం 9:45 మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ చేయటం జరుగుతుంది అని అనంతరం ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించబడుతుంది అని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి




**పెబ్బేరు- తరంగాలు**
పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై సందర్శిని రెస్టారెంట్ హెూటల్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. కర్నూలు వెళు తున్న వాహనం డివైడర్ ఎక్కి హైదరాబాదు పోయే రహదారి పైకి రావడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మూడు వాహనాలు ఒక్కొక్కటి ఢీకొనగా పలువురికి తీవ్ర గాయాలు వనపర్తి పట్టణానికి చెందిన పాండుశెట్టి అక్కడికక్కడే మృతిచెందగా కౌన్సిలర్ ఆవుల రమేష్ కు గాయాలయ్యాయి మిగతా వ్యక్తులకు కూడా గాయాలయ్యాయి వారి వివరాలు ఇంకా తెలియలేదు

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన అధికారులు



**కల్వకుర్తి- తరంగాలు**
కల్వకుర్తి పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీలత, ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు కూడా నకిలీ విత్తనాలు కాలం చెల్లిన విత్తనాలు కల్తీ విత్తనాలు అమ్మినచో చట్టపరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఫర్టిలైజర్ షాప్ యజమానులను హెచ్చరించారు.











# రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న

## చాందిని చౌదరి 'యేవమ్'

టాలీవుడ్ యువ నటులు చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి కన్నడ నటుడు యుగంధర్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'యేవమ్'. నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమాను నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తుండగా.. ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు చాందిని చౌదరి, ఆషురెడ్డిలతో పాటు భరత్‌రాజ్, కన్నడ రాయల్ స్టార్ యుగంధర్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు తాజాగా మూవీ విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాను జూన్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వికారాబాద్ లో వరుసగా హత్యలు జరుగుతుండగా.. ఈ హత్యలు ఎవరు చేస్తున్నారు అనేది ఇన్వెస్టిగేషన్ చేయడానికి ఆ ప్రాంతంలో పోలీస్ గా జాయిన్ అవుతుంది చాందిని. మరి ఆ హత్యలు ఎవరు చేస్తున్నారనేది చివరకి చాందిని పట్టుకుంటుందా లేదా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే



# ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా మనమే

## ప్రతి ఒక్కరికి కనెక్ట్ అవుతుందన్న కృతిశెట్టి

శర్వానంద్, కృతి శెట్టి జంటగా వస్తున్న సినిమా 'మనమే' జూన్ 7న విడుదలవుతోంది. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు, నిర్మాత టిజి విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలో కథానాయకురాలు కృతి శెట్టి మూవీ విశేషాలని విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు సుభద్ర. ఇప్పటి వరకూ నేను చేసిన క్యారెక్టర్స్ కి డిఫరెంట్ గా వుంటుంది. నాకు చాలా కొత్తగా వుంటుంది. ఇప్పటివరకూ క్యూట్, సాఫ్ట్, బబ్లీ క్యారెక్టర్స్ చేశాను. కానీ ఈ క్యారెక్టర్ చాలా స్టిక్ట్‌గా వుంటుంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ శ్రీరామ్ గారిని ఇంత స్టిక్ట్ గా వుంటుందా?! అని చాలా సార్లు అడిగాను. ఆయన అంత స్టిక్ట్ గా కావాలని చెప్పారు. ఆయన విజన్‌ని ఫాలో అయ్యాను. పర్శనల్ గా నాకు పెద్ద కోపం రాదు. పెద్దగా అరవను. చాలా కామ్ గా వుంటాను. సుభద్ర క్యారెక్టర్ నాకు పూర్తిగా కొత్త. శర్వానంద్ గారు వన్ అఫ్ ది బెస్ట్ పెర్ఫార్మర్. నిన్న సినిమా చూశాను. ఆయన ప్రతి సీన్ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ఆయన ఎక్స్ పీరియన్స్ కనిపించింది. ఇందులో నాకు ఓ ఫేవరట్ సీన్ వుంది. ఆ సీన్ కోసం చాలా వెయిట్ చేశాను. ఎలా చేయాలో అని చాలా అలోచించాను. కానీ శర్వానంద్ గారు చాలా కాజ్యువల్ గా వచ్చి ఆ సీన్ ని ఒక్క నిమిషంలో అద్భుతంగా ఫినిష్ చేశారు. నేను స్టన్ అయిపోయాను. శర్వానంద్ గారు పెర్ఫార్మెన్స్ ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. తనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంటుంది. అందులో ఒక బేబీ కూడా వుంది. బేబీ తో షూట్ చేయడం అంత ఈజీ కాదు. అయితే శర్వానంద్ గారు చాలా బ్యూటీఫుల్ గా హ్యాండిల్ చేశారు. 'మనమే' స్ట్రాంగ్ ఎమోషన్ కనెక్ట్ వున్న ఎంటర్ టైనింగ్ ఫిల్మ్. ఇందులో వండర్ ఫుల్ కిడ్, పేరెంట్ ఎమోషన్ వుంది. అది గ్లోబల్ ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుంది. ఈ సినిమా మా ముగ్గురి క్యారెక్టర్స్ చుట్టూ వుంటుంది. అందుకే మనమే అనే పేరు పెట్టాం. ఇది పెర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రతి సీన్ లో ఎంటర్ టైన్మెంట్ వుంటుంది.సక్సెస్ ఫెయిల్యూర్ మన చేతిలో వుండదు. మన చేతిలో లేని విషయాలు గురించి ఎక్కువగా ఆందోళన చెందకూడదని ఈ ప్రయాణంలో నేర్చుకున్నాను. నాకు ప్రిన్సెస్ క్యారెక్టర్స్ చేయడం ఇష్టం. 'బాహుబలి' లో అనుష్క గారి లాంటి క్యారెక్టర్స్. అలాగే యాక్షన్ , మార్షల్ ఆర్ట్స్ బ్యాక్ డ్రాప్ వున్న రోల్స్ చేయాలని వుంది. మూడు తమిళ్ ఫిలిమ్స్ చేస్తున్నాను.

# రుఖ్ తో పోల్చుకున్న రాధిక..

## అందుకే అన్ని అలాంటి క్యారెక్టర్స్..


బాలీవుడ్ బాద్షాకి, టిల్లు రాధికకీ ఓ మంచి పోలిక చెబుతున్నారు మిస్ నేహా శెట్టి. అదెలా సాధ్యం? ఒకవేళ కుదిరిందనే అనుకున్నా... ఏ విషయంలో... ఇలా రకరకాల అనుమానాలకు తెర తీసేశారు నేహా. ఓగ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీతో ప్రేక్షకులను పలకరించనున్న నేహా.. ఈ మధ్య మీడియా ముందుకు తరచూ వచ్చేస్తున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో నైన్‌టీస్ టైమ్ రిచ్ కిడ్‌గా కనిపిస్తారు నేహా శెట్టి. ఇప్పటిదాకా తనకున్న ఇమేజ్‌ని ఈ సినిమా కంప్లీట్‌గా మార్చేసిందని అంటారు నేహా శెట్టి. సౌమ్యంగా, అందంగా కనిపించినా, దృఢమైన మనస్తత్వం ఉన్న అమ్మాయిగా కనిపిస్తారట గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో అంతే కాదు, ఈ చిత్రంలో నేహ కేరక్టర్ కోసం అలనాటి నటి శోభన లుక్‌నీ, యాక్టింగ్‌ని రెఫరెన్స్ గా తీసుకున్నారట మేకర్స్. డీజే టిల్లులో చేసిన రాధిక కేరక్టర్ పేరుతోనే ఇప్పటికీ జనాలు తనను పిలుస్తుంటారని గుర్తుచేసుకుంటున్నారు నేహా తనని ఎవరైనా రాధిక అని పిలిస్తే, బాలీవుడ్‌లో షారుక్ ని బాద్‌షా అని పిలిచినంత ఆనందంగా ఉంటుందని అన్నారు. రాధిక కేరక్టర్ చేసిన తర్వాత పర్సనల్ లైఫ్‌లోనూ మంచి మార్పు కనిపించిందని చెబుతున్నారు నేహా. చీరలు కట్టుకోవడాన్ని ఇష్టపడుతున్నానని అన్నారు. గతంతో పోలిస్తే చీరకట్టు సౌకర్యవంతంగా అనిపిస్తోందని., తనకు చీరకట్టులో ఉన్న పాత్రలే వస్తున్నాయని., తాను కూడా ఇష్టంగా చేస్తున్నానని చెప్పారు.



# టొబాకో యాడ్‌లో నటించేందుకు

## పుష్ప నిరాకరణ

పదికోట్లు ఇస్తామని చెప్పినా నో అన్న బన్నీ స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్?కు వరల్డ్ వైడ్ ఉన్న ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. పుష్ప సినిమాతో బన్నీ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. అంతేకాదు పుష్పరాజ్ పాత్రలో అద్భుతమైన నటనకు ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డ్ అందుకుని సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఈ మూవీతో అటు భారీగా రెమ్యునరేషన్ పెంచేశాడు బన్నీ. ఇప్పటివరకు సౌత్ ఇండస్ట్రీలో అత్యధిక ఫాలోయింగ్ సంపాదించుకున్న బన్నీకి.. ఇప్పుడు నార్త్ లో విపరీతమైన ఫ్యాన్ బేస్ పెరిగింది. అయితే పుష్ప మూవీ తర్వాత బన్నీతో తమ ఉత్పత్తులను యాడ్స్ రూపంలో ప్రమోట్ చేసేందుకు ఎన్నో కంపెనీలు పోటీపడ్డాయి. ఆ సమయంలో కొన్ని యాడ్స్ కూడా చేశారు బన్నీ. కానీ ఓ అంతర్జాతీయ సంస్థకు ఆఫర్ మాత్రం సున్నితంగా రిజెక్ట్ చేశారట. సదరు సంస్థ నిమిషం యాడ్ కోసం రూ.10 కోట్లు ఆఫర్ చేసినా అసలు చేయనని చెప్పేశారట. ఇంతకీ బన్నీ ఆ డెసిషన్ ఎందుకు తీసుకున్నారో తెలుసుకుందామా. పుష్ప: ది రూల్ విడుదలైన తర్వాత అల్లు అర్జున్‌కి తెలిసిన పొగాకు బ్రాండ్ టెలివిజన్ వాణిజ్య ప్రకటనను ఆఫర్ చేసిందట. అందుకు సుమారు రూ.10 కోట్లు ఆఫర్ చేశారట. కేవలం 60 సెకండ్లు మాత్రమే తమ యాడ్ లో కనిపించాలని రిక్వెస్ట్ చేశారట. కానీ ఆ ఆఫర్ ను బన్నీ సున్నితంగా రిజెక్ట్ చేశారని సమాచారం. మద్యం, పొగాకు వంటి ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ ప్రకటనలలో నటిస్తే తన అభిమానులను, శ్రేయోభిలాషులకు చెడును వ్యాప్తి చేసినట్లు అవుతుందని అన్నారట. అందుకు తనకు ఎంతో రెమ్యునరేషన్ ఇచ్చినా చేయనని అన్నారట. మే31న ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ సందర్భంగా బన్నీ తీసుకున్న ఈ సూపర్ డెసిషన్ న్యూస్ మరోసారి నెట్టింట వైరలవుతుంది. అప్పట్లో బన్నీ తీసుకున్న నిర్ణయంపై ప్రశంసుల కురిపిస్తున్నారు ఫ్యాన్స్ ఇదిలా ఉంటే ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప 2 చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే.





# హీరో అర్జున్ చిన్న కూతురు ఐడియాకుహ్యాట్సాఫ్

## ఏం చేస్తుందంటే

సౌత్ ఇండస్ట్రీలో యాక్షన్ కింగ్?గా గుర్తింపు తెచ్చుకున్న హీరో అర్జున్ సర్జా. తెలుగు, కన్నడ భాషల్లో అనేక చిత్రాల్లో నటించారు. అర్జున్ పెద్ద కూతురు ఐశ్వర్య అర్జున్ కథానాయికగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కానీ చిన్న కూతురు అంజన అర్జున్ మాత్రం బిజినెస్ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. తండ్రి, అక్క మాదిరిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టకుండా వ్యాపారవేత్తగా రాణిస్తుంది. పారిశ్రామికవేత్తగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. హైదరాబాద్?లో హ్యాండ్‌బ్యాగ్‌ల తయారీ యూనిట్‌ను స్టార్ట్ చేసింది. హ్యాండ్‌బ్యాగ్‌ల తయారీ రంగంలోకి కొత్త ప్రయోగాలు చేస్తుంది. కొన్నాళ్ల క్రితం తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అంజనా అర్జున్ హ్యాండ్ బ్యాగ్ తయారీ సంస్థను ప్రారంభించి ఆమెను అభినందించారు. అంజనా హ్యాండ్ బ్యాగ్స్ తయారికి పండ్ల తొక్లను ఉపయోగిస్తుంది. పండ్ల తొక్కలను వాడే ప్రత్యేకమైన ఫార్ములాతో ఈ హ్యాండ్ బ్యాగ్స్ తయారు చేస్తుంది. ఈ పద్ధతిని ప్రపంచంలో ఇప్పటివరకు ఎవరు ఉపయోగించలేదు. మొదటిసారిగా అంజనా అర్జున్ ఉపయోగిస్తుంది వ్యాపారవేత్తగా రాణిస్తున్న అంజనా.. ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తు నెట్టింట సందడి చేస్తుంది. అలాగే అందంలో అచ్చం హీరోయిన్ గా కనిపిస్తుంది. ప్రస్తుతం అంజనా అర్జున్ ఫోటోస్ వైరలవుతున్నాయి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**